కలువ పూల కోసం దిగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: కలువ పూల కోసం చెరువులో దిగి సోమయాజుల రమణ(48) అనే వ్యక్తి మృతి చెందాడని సీఐ వివెన్ మూర్తి తెలిపారు సీఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని మనసు విధికి చెందిన సోమాదుల రమణ అనే వ్యక్తి శుక్రవారం వరలక్ష్మీ వ్రతానికి కల్వ పువ్వులు అమ్మడం కోసమని మొనసభ వీధి చివరలో ఉన్న జగన్నాథ్ చెరువులో దిగి ఊపులో చిక్కుకుపోయి మరణించాడని రమణ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు శనివారం వెతకగా చెరువు గట్టుపై అతని బట్టలు కనిపించాయని కొద్దిసేపటికి రమణ మృతదేహం కూడా చెరువులో తేలియాడిందని కుటుంబ జీవనోపాధి కోసం చెరువులో దిగి మరణించాడని మృతుని సోదరుడు సమాధుల సూరిబాబు శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ పివి రమణ కేసు నమోదు చేశారని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

యుపిఎస్ నీ వ్యతిరేకిస్తూ నిరసన

విశాలాంధ్ర-శృంగవరపుకోట : కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ను వ్యతిరేకిస్తూ శృంగ వరపుకోట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యుపిఎస్‌ను ఎట్టి పరిస్థితిలో అంగీకరించేది లేదని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. యుపిఎస్ వద్దు -ఓపిఎస్ ముద్దు అని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమం లో యూ టి ఎఫ్ జిల్లా కార్యదర్శి జివి రమణ,జిల్లా కార్య వర్గ సభ్యులు గూనూరు వెంకట రావు, మండల ప్రధాకార్యదర్శి ఏ శ్రీనివాస్, మహిళా అధ్యక్షులు లక్ష్మి, సీనియర్ నాయకులు అర్జున, సీపీఎస్ ఉపాధ్యాయులు భద్రావతి జి గణేష్ నాయుడు పీజీఏ నాయుడు పీఎస్ మూర్తి వైభాస్కరరావు అలాగే ఎంటిఎస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ పౌరుడికి సమాన హక్కులు : తహసీల్దార్ సురేష్

విశాలాంధ్ర-భోగాపురం : భారత రాజ్యాంగం ప్రక్రారం ప్రతీ పౌరుడికి సమాన హక్కులు ఉంటాయని తహసీల్దార్ ఎం. సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని హరిజన కాలనీలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పౌరహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగంలో దళిత, గిరిజనుల కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో అధికారులు హాజరై దళితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పయ్యమ్మ, ఎంపిడిఓ అప్పలనాయుడు, ఎస్.ఐ సూర్య కుమారి ఇంచార్జి ఇ.ఓ సురేష్, ఆర్ ఐ కిశోర్, విఆర్ఓ రామునాయుడు పాల్గొన్నారు.

వాహన ఫైనాన్సింగ్ పై యూబీఐతో టీకేయం భాగస్వామ్యం

విశాలాంధ్ర-విజయనగరం: టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) నేడు వినియోగదారులకు సమగ్రమైన వాహన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించటం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుంది. కస్టమర్‌ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం , టొయోటా వాహనాలను గతంలో కంటే మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావడానికి ఆకర్షణీయమైన పరిష్కారాలను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం అని టొయోటా కిర్లోస్కర్ మోటర్ సంస్థ యొక్క సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా వ్యక్తిగత వినియోగం కోసం కొనుగోలు చేసిన ఏదైనా టొయోటా వాహనాల ఆన్-రోడ్ ధరపై 90 శాతం వరకు ఫైనాన్సింగ్‌ను అందించనున్నామన్నారు. అలాగే యూనియన్ వెహికల్ స్కీమ్ కింద సంవత్సరానికి 8.80 శాతం నుండి ప్రారంభమయ్యే ప్రస్తుత వడ్డీ రేట్లతో 84 నెలల వరకు సౌకర్యవంతమైన ఈఎంఐ సదుపాయాలను వినియోగించుకోవచ్చు అన్నారు. వీటితో పాటుగా యూనియన్ పరివాహన్ పథకం కింద వాణిజ్య వాహనాల కోసం 60 నెలల వరకు ఫైనాన్సింగ్ అవకాశాలు అందిస్తామన్నారు. దేశవ్యాప్తంగా వాహన ఫైనాన్సింగ్ అవకాశాలను పెంపొందించడం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకున్నామని చెప్పారు. ఈ భాగస్వామ్యం ద్వారా టయోటా వాహనాన్ని గ్రామీణ సెమీ అర్బన్ ప్రాంతాలలో ఎక్కువ మంది కస్టమర్‌లకు చేరువ చేయడం తమ లక్ష్యం" అని అన్నారు.

తోటపల్లి నీటి విడుదలకై రామ మల్లిక్ నాయుడు ఆరా

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి నియోజకవర్గం క్యాంపు కార్యాల యంలో ఈరోజు అధికారులు, నాయకులతో సమావేశమై తోటపల్లి నీరు విషయంపై తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక నాయుడు అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో చీపురుపల్లి, గరివిడి, గుర్ల మండలాలకు సంబంధించి నీటి సరఫరాపై అధికారులను అడిగి తెలుసు కొన్నారు. కుడి ప్రధాన కాలువ గుండా ఇప్పటి వరకు గరివిడి మండలం దుమ్మెద, దేవాడ, శివరాం, మరియు చీపురుపల్లిలో శ్రీకాకుళం బ్రాంచ్ కనాల్ ద్వారా నీటి సరఫరా జరిగిందని కుడి ప్రధాన కాలువ లోని డీఎంఎఫ్ గ్రాంట్ ద్వారా జరిగిన పనిద్వారా నీటి ప్రవాహం పెరిగిందని, ఈ డీఎంఎఫ్ గ్రాంట్ ద్వారా మంజూరు చేయబడిన పని దాదాపుగా పూర్తి కావచ్చిందని, దానివల్ల నీటి సరఫరా పెరిగిందని అధికారులు కిమిడికి తెలియజేశారు. ఇంతవరకు నీటి సరఫరా కానట్టి గ్రామాలకు రెండవ విడతలో నీటి సరఫరా చేసి, మొత్తం ఆయకట్టకు నీటి సరఫరా చేయమని కిమిడి కోరారు. మిగిలిన ఆయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలిసినిదిగా కిమిడి రామ మల్లిక్ నాయుడు అధికారులను కోరారు.

కౌన్సిలింగు ప్రక్రియతో మహిళా సంరక్షణ పోలీసులకు బదిలీలు : ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లాలో వివిధ గ్రామ/వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న మహిళా సంరక్షణ పోలీసులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గారు జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం కౌన్సిలింగు నిర్వహించి, వారు కోరుకున్న చోటుకు బదిలీలు చేస్తూ, ఉత్తర్వులు జారీ చేసారు. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారంగా వివిధ సచివాలయాల్లో పని చేసుకున్న మహిళా సంరక్షణ పోలీసులకు వారి యొక్క వ్యక్తిగత, కుటుంబ ఆరోగ్యపరమైన సమస్యలను, భాగస్వామి ఉద్యోగాలను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వ నిబంధనలు మేరకు ప్రాధాన్యత కల్పిస్తూ బదిలీలు చేపట్టారు. అంతేకాకుండా, ఈ బదిలీలలో ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మ్యూచువల్ బదిలీలకు కూడా జిల్లా ఎస్పీ అవకాశం కల్పించారు. కౌన్సిలింగుకు హాజరైన మహిళా సంరక్షణ పోలీసుల సీనియారిటీ ప్రాతిపదికన ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ పిలిచి, వారితో మాట్లాడి, వారి సమస్యలను విని, వాటిని పరిష్కరించే దిశగా వారు కోరుకున్న చోటుకు బదిలీ చేసారు. వివిధ సచివాలయాల్లో ఏర్పడుతున్న ఖాళీలను వివరాలను స్క్రీన్పై చూపుతూ, వారు కోరుకున్న చోటుకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా బదిలీలు చేయడంతో మహిళా సంరక్షణ పోలీసుల్లో హర్షం వ్యక్తమైంది. జిల్లాలోని వివిధ సచివాలయాల్లో పని చేస్తున్న మహిళా సంరక్షణ పోలీసుల్లో వైద్య పరమైన ఇబ్బందులు, స్పౌజ్ కోటా, దివ్యాంగులకు అత్యధిక ప్రాధాన్యతను కల్పించి, వారిని ముందుగా కౌన్సిలింగుకు పిలవడం జరిగింది. మరి కొంతమంది మహిళా సంరక్షణ పోలీసులకు రిక్వెస్టులను పరిశీలించి, వారిని కూడా వారు కోరుకున్న చోటుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ బదిలీ చేస్తూ, ఉత్తర్వులు జారీ చేసారు. ఈ కౌన్సిలింగు ప్రక్రియలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) అస్మా ఫర్హీన్, ఎస్పీ సిబల కే.కే.వి.విజయనాథ్, ఎ.వి.లీలారావు, కార్యాలయ పర్యవేక్షకులు వెంకటలక్ష్మీ, సీనియర్ సహాయకులు తేజ, ఐటి కోర్ టీం ప్రకాశం పాల్గొన్నారు.

మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి

పర్యావరణ పరిరక్షణతోనే కాలుష్య నివారణ సాధ్యం

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ రోజున రాష్ట్రమంతటా కూడా లిక్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్రగాలి చేయడానికి ఒక ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టమని చీపురుపల్లి నియోజకవర్గ కూటమి నేతలు రౌతు కామ నాయుడు విసినిగిరి శ్రీనివాసరావు తదితరులు అన్నారు. అందులో భాగంగా శుక్రవారం చీపురుపల్లి నియోజకవర్గం లో శాసనసభ్యుడు కిమిడి కళావెంకటరావు ఆదేశాల మేరకు చీపురుపల్లి పట్టణంలోనే స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఎంపీడీఓ, ఎమార్వో, ఎన్ డి ఏ ప్రభుత్వం జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి నాయకులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఎన్డీఏ కూటమి నాయకులు జనసేన పార్టీ ఇన్చార్జి విసినిగిరి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కామునాయుడు మాజీ ఆర్ఈసీఎస్ ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు, తెలుగుదేశం టౌన్ ప్రెసిడెంట్ గవిడి నాగరాజు హారతి సాహూ సబ్బి సోనియా జనసేన జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కోట్ల కృష్ణ జనసేన శంకర్ బాల లక్ష్మనాయుడు, ప్రభుత్వ అధికారులు ఎంజిఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు విద్యార్థిని విద్యార్థులు కూటమి సభ్యులు అందరితో కలిసి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్ నుండి మూడు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం చీపురుపల్లి మూడు రోడ్ల కూడలి లో మానవహారాన్ని నిర్వహించారు. స్థానిక గౌరవ ఎంపీడీవో కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరితో వనమహోత్సవ ప్రతిజ్ఞను చేయించారు .రాష్ట్ర ప్రభుత్వం పర్యా వరణం పరిరక్షణ పట్ల తీసుకున్న ఈ నిర్ణయాన్ని పట్టణంలో ప్రజలు నాయకులు అధికారులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ హర్షాన్ని వ్యక్తం చేశారు . పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని భావితరాలకు బంగారు భవిష్యత్తును ఇవ్వాలనే నినాదంతో ప్రతీ ఒక్కరూ ఒక మొక్క నాటాలని నినదిస్తూ ర్యాలీ నిర్వహించడం పట్ల ప్రజలందరూ ప్రభుత్వాన్ని అభినందించారు.

జెఎన్‌టియు జివి లో వనమహోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలా జికల్ యూనివర్సిటీ గురజాడ విజయనగరంలో శుక్రవారం వన మహోత్సవకార్యక్రమం నిర్వహిం చబడింది.ఈ కార్యక్రమానికి జిల్లా అటవి శాఖ అధికారి ఎస్.వెంకటేష్ బొండపల్లి నర్సరీ నుండి మొక్కలను అందించారు. కార్యక్రమంలో మొక్కలను విశ్వవిద్యా లయం ఇన్చార్జి ఉప-కులపతి, రిజిస్ట్రార్, డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు కలసి మొక్కలను నాటారు.ఈ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. జయసుమ , కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్. రాజేశ్వరరావు, యూనివర్సిటీ డైరెక్టర్లు, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ వి.మణికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఏ. శ్రీనివాసులు, డాక్టర్ . బి ధర్మారావు సిబ్బంది పాల్గొన్నారు.

మార్బుల్ పలకలు పడి యువకుడు మృతి

విశాలాంధ్ర-రాజాం : రాజాంలో విషాదం చోటు చేసుకుంది. గృహ నిర్మాణానికి సంబంధించి మార్బుల్ పలకలను లగేజ్ వ్యాన్లో తరలిస్తుండగా చీపురుపల్లి రోడ్డులో అదుపుతప్పి వాహనంలోని మార్బుల్ పలకలు అదే వాహనంలో ఉన్న నందమూడి శశి పై పడడంతో నందమూడి శశి తీవ్ర గాయాలు పాలయ్యాడు. హుటా హుటిన రాజాం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే కొండంపేట గ్రామానికి చెందిన శశి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య ఆరు నెలల పాప ఉంది.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర-మెరకముడిదాం : ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు చేయూతని అందిస్తూ పారిశ్రామిక వేత్తలుగా చేయాలన్నదే తమ సంస్థ ఉద్దేశమని ఐసిడబ్ల్యుడిఎస్ మేనేజర్ అల్లు పోలి నాయుడు అన్నారు .మంగళవారం గర్భం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో సమగ్ర శిశు మహిళ అభివృద్ధి సేవా సంస్థ (ఐసిడబ్ల్యు డి ఎస్)ఆధ్వర్యంలో సుమారు 10 డ్వాక్రా సంఘాల గ్రూపులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలనే ఉద్దేశంతోతమ సంస్థ ద్వారా నగదు రూపంలో కాకుండా వస్తు రూపంలో మహిళలకు అందజేసి వాళ్లను మహిళా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడం జరుగుతుందని అన్నారు.తమ సంస్థ ద్వారా ఉచిత శిక్షణతో పాటు తయారు చేసే వస్తువులకు మార్కెటింగ్ కూడా చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ అవకాశాన్ని డ్వాక్రా మహిళా సంఘాలు అందరూసద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ డి.పి.ఎమ్. అల్లు నాయుడు ,డివియం శ్రీనివాసరావు, ఎం ఈ పిన్నింటి వెంకటేశు మండల డీలర్ చెల్లూరు ధనంజయ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు,గర్భాం వైస్ సర్పంచ్ తాడ్డి సత్యం నాయుడు,యువ నాయకులు సత్తారు శ్రీనివాసరావు ,తాడ్డి చందు,డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

బర్మా కాలనీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

కొట్టాం పిహెచ్‌సి యూనిట్ ఆఫీసర్ బి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఎస్.కోట: ఎస్.కోట పట్టణ కేంద్రంలో బర్మా కాలనీలో మెడికల్ సబ్ యూనిట్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, కొట్టం మెడికల్ ఆఫీసర్ హాజరై గ్రామము లోని ఇంటింటికి వెళ్లి లార్వా నిర్మూలన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అంతేకాకుండా ఆ గ్రామస్తులకు ఈ నీటి నిల్వలు ఉండడం వలన దోమలు అందులో గుడ్లు పెట్టి దోమల సంతతిని అభివృద్ధి చేసుకోవడం జరుగుతుంది. ఆ దోమలు మనకు కుట్టడం వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, ఫైలేరియా, మెదడు వ్యాపు వంటి వ్యాధులు వచ్చి మనిషి చనిపోయే ప్రమాదం ఉంది అందువలన మన పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా టైర్లు, రుబ్బురోలు, కొబ్బరి బొండాలు, పాడైపోయిన పాత్రలలో నిల్వ నీరు ఉండకుండా చూసుకోవడం మంచిది అని ఆ గ్రామస్తులకు హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శంకర్ , ఏఎన్ఎం ఎటిఎస్ రాజశేఖర్, ఆశాకార్యకర్తల హాజరు కావడం జరిగింది.

శ్రీ క్షేత్రంలో లక్ష్మీ హవనం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు . శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు ,చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ లక్ష్మీ హవనం గావించారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ,ఉమాదేవి దంపతులు,భక్తులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ ఆలయంలో లక్ష్మీఅష్టోత్తర పారాయణ

108 మంది మహిళలచే లక్ష కుంకుమార్చణ

విశాలాంధ్ర-జామి: మండలంలోని కుమరాం (కళ్యాణ్‌నగర్)లో ఉన్న శ్రీ ఐశ్వర్యలక్ష్మీనృసింహతిరువారాధనా పీఠం లో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సన్నిదిలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని లక్ష్మీఅష్టోత్తర పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, ప్రధాన అర్చకులు కందాళ లక్ష్మీవర ప్రసాదాచార్యుల వేదమంత్రోచ్చరణ నడుమ 108 మంది మహిళలతో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే 108 మంది మహిళలతో లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా లక్ష్మీనరసింహునికి పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం పూజకు వచ్చిన ప్రతీ మహిళలకు లక్ష్మీనరసింహుని ప్రతిమలను, ఆలయం తరుపున ప్రత్యేక సారె రూపంలోని వివిద వస్తువులను అందజేసారు. పూజా కార్యక్రమం అనంతరం మహిళలకు ప్రసాద వితరణ చేపట్టారు. శ్రావణమాసంలో ఇటువంటి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు మహిళలను ఆనందం వ్యక్తం చేసారు. అలాగే మహిళలకు పూజాద్రవ్యములను, కుంకుమను ఆలయం తరుపున ఉచితంగా అందజేసారు. ఈకార్యక్రమంలో కుమరాం, మొకాసాకొత్తవలస, బలరాంపురం, భీమసింగి, అట్టాడ, జామితోపాటు పద్మనాభం మండలాలనుంచి సైతం మహిళలు హాజరై పూజలు నిర్వహించారు.

పింఛన్ల పంపిణీకై అర్హులు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-తెర్లాం: పెన్షన్ ఎండిఓ రామకృష్ణ మాట్లాడుతూ తెల్లవారి సరికి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు దారులకు శుభవార్త అనగా శనివారం 31వ తేదీ ఆగస్టు పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమం జరుగుతుందని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎప్పుడు లేని విధంగా ఇంతవరకు జరిగిన విధంగా ఒకటో తేదీ కంటే ముందే పెన్షన్ ఇచ్చేటటువంటి కార్యక్రమం చేస్తున్నాం కనుక ప్రజల్లో మరంతా అవగాహన కలిగించడం అలాగే ఈ ఇన్ఫర్మేషన్ ని ప్రజలందరికీ చేరే విధంగా మీడియా ముఖ్యంగా మీరందరూ మరొకసారి దీన్ని ప్రజలకు చేరే విధంగా చేరే విధంగా మీరు చర్యలు తీసుకుంటారని అన్నారు. కనుక శనివారం ఉదయం 6 గంటల నుండి 95% ఉదయం 10 గంటల లోపే పూర్తి చేసేటటువంటి దిశలో ఉన్నామని, కనుక ప్రజలందరూ అందుబాటులో ఉండాలని మీ తరఫునుండి కూడా ఈ ఇన్ఫర్మేషన్ అందరికీ పాస్ చేస్తున్న కోరుకుంటున్నాను.

వైభవంగా ఊరూవాడా వన మహోత్సవ కార్యక్రమం

ఆదర్శనగర్ లో వన మహోత్సవం

విశాలాంధ్ర-రాజాం: వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని వనమహోత్సవ సందర్భంగా రాజాం మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు పిలుపునిచ్చారు. రాజాం టౌన్లో 17వ వార్డు ఆదర్శనగర్ గోపాలపురం వెళ్లే రోడ్డు లో శుక్రవారం మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ కూడా తన ఇంటి వద్ద మొక్కలు నాటి సంరక్షణ చేయాలని కమిషనర్ రామా అప్పలనాయుడు సూచించారు. కార్యక్రమంలో టీడీపీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టంకాల కన్నం నాయుడు, కార్యదర్శి శాసపు రమేష్ నాయుడు, జిల్లా పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి మరిపి జగన్ మోహన్ రావు, గంది గోపి, పింకీ గౌరీశ్వరరావు మాస్టర్, దంగుడు బియ్యపు శ్రీనివాసరావు, జరజాన నితిన్, అల్లు మాధవి, సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిహెచ్‌ఎస్ లో వన మహోత్సవం

విశాలాంధ్ర-ఎస్.కోట: ఎస్.కోట పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులచే వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థి దశ నుండే మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని ప్రత్యేక అధికారి మురళీకృష్ణ విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా పర్యావరణానికి హాని కలిగించలేనటువంటి విద్యార్థులకు సహజ వ్యాయామం అయినటువంటి సైకిల్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి అరుణకుమారి, మండల అభివృద్ధి అధికారి శేషుబాబు, మండల విద్యాశాఖ అధికారి నర్సింగరావు మరియు ఎంఈఓ 2లక్ష్మి, ఈవోపిఆర్డి ఐ లక్ష్మి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో తిరుపతిరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ ఇతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వనమహోత్సవ సందర్భంగా సైకిల్ ర్యాలీ

విశాలాంధ్ర-రాజాం: విజయనగరం జిల్లా కలెక్టర్ బి.అంబేద్కర్ ఆదేశాలు మేరకు రాజాం పట్టణం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి బొబ్బిలి జంక్షన్ వరకు తహసిల్దార్ వి.కృష్ణంరాజు, మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పల నాయుడు, ఎంపీడీవో వావిలపల్లి శ్రీనివాసరావు, ఎంఈఓ ఎం.ప్రవీణ్ కుమార్, ఎంఈఓ వై.దుర్గారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రసాద్, రెవెన్యూ ఆర్ఐ.సాగర్, బి.వి.అచ్యుతరావు మాస్టర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామ్‌మల్లిక్ నాయుడు ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర-గుర్ల: మండల కేంద్రంలో ప్రభుత్వం జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు మొక్కలు నాటారు. వన మహోత్సవంలో భాగంగా వీటిని ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ వెన్ని సన్యాసినాయుడు, జడ్పిటిసి శీర అప్పలనా యుడు మొక్కలునాటారు కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, ప్రసాద్, ఎన్డీయే కూటమి నాయకులు కిరణ్ బాబు, మహేష్, రామనాయుడు, ఎంపీడీవో కళ్యాణి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పిఓ కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఐసిడిఎస్ :సిడిపిఓ

విశాలాంధ్ర -గుర్ల: మండల కేంద్రంలోని కేజీబీవీ లో ఐసిడిఎస్ సిడిపిఓ ఆరుద్ర శుక్రవారం మొక్కలు నాటారు వన మహోత్సవంలో భాగంగా వీటిని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, ఎస్సై పి. నారాయణరావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ జానకి, సూపర్వైజర్ రాధిక తదితరులు నాటారు నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.

విశాలాంధ్ర- మెరక ముడిదాం: మండల కేంద్రంలో ఎస్సీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో అన్ని శాఖలు అధికారులు భాగస్వాములై వన మహోత్సవం కార్య క్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో 50 మొక్కలును నాటటం జరిగింది.వన మహోత్సవం కార్యక్రమంను స్థానిక సర్పంచ్ బోనెల కన్నమ్మ మొక్క నాటి ప్రారంభించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా ప్రతిజ్ఞ చేశారు.అలాగే గర్భాం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ,ఎమ్మార్సీ కార్యాలయం వద్ద మండల విద్యా శాఖధికారి ఎం చంద్రశేఖర్, గర్భాం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహం వద్ద వార్డెన్ వెంకటరావు మొక్కలు నాటారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు.వన మహోత్సవం కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గిరిధర్, ఈఓపిఆర్డీ పుష్పారావు, విద్యా శాఖాధికారులు చంద్రశేఖర్, ధర్మ శ్రీను, ఉపాధి హామీ పథకం ఏపీఓ నరేంద్ర కుమార్, ఫారెస్టు అధికారులు,టిడిపి నాయకులు టి శ్రీధర్, ఉపాధ్యాయులు, అన్ని శాఖలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో దాదాపుగా 1250 మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నందిగామలో పాల్గొనడం గున్నారు వీరితోపాటు ఎండిఓ ఎస్ రామకృష్ణ కార్యక్రమం లో నందిగామలో సచివాలయం దగ్గర అంగన్వాడి సెంటర్ దగ్గర అలాగే కోనేరు చెరువు గట్టు పైన మొక్కలు నాటడం జరిగింది నాటుతూ ప్రజలతో హరిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణం చేయాలని ప్రతిజ్ఞ చేయించడం కూడా జరిగింది అలాగే గంగన్నపాడులో జరిగిన వనమహోత్సవ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అలాగే సర్పంచ్ సభ్యులు అలాగే నాయకులు అలాగే ఏపీఓ సుశీల అలాగే ఈసీ సిబ్బంది అలాగే సచివాలయం సిబ్బంది అందరు కూడా పాల్గొని ఎంతో పండగ వాతావరణం లో ఈ వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మనిషి మనుగడ ప్రకృతిపై ఆధారం...

స్పెషలాఫీసర్ ప్రమీల గాంధీ

మెంటాడ: చెట్లను ఎక్కువగా పెంచడం ద్వారా అడవులను పరిరక్షించుకొనుట ద్వారా సకాలంలో వర్షాలు పడతాయని రుతువులు సక్రమంగా వస్తాయని తద్వారా వ్యవసాయం దిగుబడులు ప్రజారోగ్యం మెరుగుపడుతుందని మనిషి మనుగడ ప్రకృతిపై ఆధారపడి ఉందని మండల స్పెషల్ ఆఫీసర్ ప్రమీల గాంధీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమం శుక్రవారం మండలంలో జి టి పేట, పిట్టాడ గ్రామాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమీల గాంధీ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యానికి మొక్కలను విరివిగా పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు, మాజీ వైస్ సర్పంచ్ చౌక్కాకు సన్యాసినాయుడు, కొరుపిల్లి అప్పల రాజు, వడ్డీ సతీష్, తాతాసాహెబ్, ఎంపీడీవో త్రివిక్రమరావు, ఏపీఓ చిన్నపియ్య , ఎం ఈ ఓ వర్మ, ఫారెస్ట్ అదికారి సమత సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

..పర్యావరణాన్ని కాపాడుకుందాం

రామభద్రపురం : పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రజలదేనని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో సచివాలయం 2 వద్ద ఆయన మొక్కలు నాటారు. అలాగే తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ లక్ష్మణరావు, ఎంపీడీవో ర మ మని మొక్కలు నాటారు. అలాగే కొట్టక్కి లో జడ్పిటిసి సరస్వతి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి నిమ్మకాయలతో ప్రత్యేక అలంకరణ

విశాలాంధ్ర-చీపురుపల్లి : విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం గ్రామనందు వేంచేసి యున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు శ్రావణ మాస ఉత్సవాలలో భాగముగా నాలుగవ శుక్రవారం సందర్భముగా నిమ్మకాయలతో అమ్మవారిని సౌభాగ్యమానంగా ప్రత్యేక అలంకరణచేశారు. శుక్రవారం ఉదయం పట్టణంలో గల మహిళలు అత్యంత వైభవపేతంగా భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చనలు చేశారు. నాలుగవ శ్రావణమాస శుక్రవారం పూజలతో ఆలయం శోభాయమానంగా వికసించింది. పూజలు చేసిన భక్తులతో ఆలయం ప్రాంగణం కటకటలాడింది.

హరితాంధ్రప్రదేశ్ కోసం అడుగు ముందుకు వేద్దాం

టిడిపి అధ్యక్షుడు వెంకటరమణ

విశాలాంధ్ర-జలుమూరు : హరితాంధ్రప్రదేశ్ కోసం ఒక అడుగు ముందుకు వేద్దామని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని మండల టిడిపి అధ్యక్షులు కత్రి వెంకటరమణ అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గుమ్మపాడు గ్రామ సచివాలయ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పచ్చదనం పరిశుభ్రత ఎంతో మేలుకరం జరుగుతుందని వాతావరణంలో మార్పు వస్తుందని అన్నారు.

పలాసలో పనిచేయడానికి అధికారులు భయపడుతున్నారు : మున్సిపల్ చైర్మన్

- తప్పుడు ఫిర్యాదులు పరిగణలోకి తీసుకోవద్దని తీర్మానం..
- మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గలో పనిచేసేందుకు అధికారులు భయపడుతున్నారని, ఇక్కడకు వచ్చి పనిచేయడానికి కూడా ఏ అధికారి ముందుకు రావడం లేదని ప్రతీ పనిపై విజిలెన్స్ కు పిర్యాదులు చేయడమే కారణమని, జంట పట్టణాలు పిటిషన్లకు కుటీర పరిశ్రమని, ఫిర్యాదులపై ఒక తీర్మాణం చేయాలని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. శుక్రవారం పలాస కాశీబుగ్గ మున్సిపల్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరిగే ప్రతీ అభివృద్ధి పనులపై బుల్లు ప్రధాన్ అనే వ్యక్తి పదేపదే విజలెన్స్ అధికారులకు ఫిర్యాదులు చేయడంతో అభివృద్ధి నిలిచిపోవడంతో పాటు, కాంట్రాక్టరుకు బిల్లులు కావడం లేదని, దీనితో పనులు చేయడానికి కాంట్రాక్టర్లు కాని, ఇక్కడ పనిచేయడానికి అధికారులు కాని ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బుల్లు ప్రధాన్ తప్పుడు ఫిర్యాదులను పరిగణలోనికి తీసుకోవద్దని మున్సిపాలిటీ తీర్మాణం చేయాలని సభ్యులకు సూచించారు. దీనిపై సభ్యులు ఫిర్యాదులపై తమ అవేదనలు వ్యక్తం చేస్తూ తప్పుడు ఫిర్యాదులపై ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ తీర్మాణం కాఫీలను విజిలెన్స్, మున్సిపల్ ఉన్నతాధికారులకు పోలీసు ఉన్నతాధికారులకు నోట్ తయారు చేసి పంపించాలని చైర్మన్ గిరిబాబు కమీషనర్ టి.నాగేంద్రకుమార్‌కు ఆదేశించారు. తప్పుడు ఫిర్యాదులపై చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, గుజ్జు జోగారావు, దుర్గా శంకర్పండా, గురిటి సూర్యనారాయణ, జోగ త్రివేణి. డొక్కరి తులసిలు మాట్లాడుతూ గతంలో అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు పోటీ పడేవారని. నేడు బుల్లు ప్రధాన్

విజిలెన్స్ ఫిర్యాదులకు భయపడి పనులు చేయడానికి ముందుకు రావడం లేదని, ఒక్క వ్యక్తి వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని దీనిని నివారించవలసిన అవసరం ఉందన్నారు. ఫిర్యాదులకు భయపడి ప్రదాన్ కు అధికారులు డబ్బులు ఇవ్వడం అలవాటు చేయడం వల్ల ఆయన ఫిర్యాదులు పెడుతూ అధికారులను బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించి ప్రతీ రోజు ఏదో ఒక ఫిర్యాదు పెడుతునే ఉన్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బుల్లు ప్రదాన్ కూడా కాలువ ఆక్రమించి ఇళ్లు నిర్మించారని దీనిపై ఆర్.టి.ఏ ద్వారా తమకు సమాచారం ఇస్తే తాము కూడా ఆయనపై ఫిర్యాదులు చేస్తామన్నారు. దీనిపై కమీషనర్ టి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ విజిలెన్స్ అధికారులు ఫిర్యాదు చేయడంవల్ల ఆ పనికి సంభందించిన ఫైల్ లు విజిలెన్స్ అధికారులు తీసుకుపోతారని విచారణ పూర్తయిన వరకు తమకు ఫైల్ ఇవ్వరని అందువల్ల తమకు బిల్లులు చేయడానికి కూడా అవకాశం ఉండదని అన్నారు. దీనివల్ల కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదని, అధికారులకు కూడా పనిచేయడానికి ఇష్టం లేదని. ఇక్కడ పనిచేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని, తనకు బదిలీ చేసినా ఎవరికి నియమించకపోవడమే ఉదాహరణగా చెప్పుకోవచ్చని అన్నారు. తీర్మాణం నోట్‌ను ఉన్నతాధికారులకు పంపించడం జరుగు తుందన్నారు. కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ మహాత్మగాంధీ షాపింగ్ కాంప్లెక్స్, ఐడిఎస్‌ఎంటి దుఖాణదారులు బకాయిలపై కొంత గడువు ఇవ్వాలని దుకాణదారులు కోరుతున్నారన్నారని అన్నారు. దీనికి గడువు ఇవ్వడం జరుగుతుందని, చైర్మన్ గిరిబాబు, నాగేంద్రకుమార్‌లు తెలిపారు. కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ మాట్లాడుతూ తమ వార్డులో ఒక కాలువ పూడికతీతకు 3 లక్షలు రూపాయలు పెట్టారని ఒక్క కాలువకా వార్డు మెత్తానికా అని ప్రశ్నించారు. తమ వార్డులో విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని, స్థంభాలు మార్చవలసి ఉందని విద్యుత్ అధికారులు ఎవరూ హాజరు కావడం లేదని అన్నారు. వార్డులో ఎక్కడైనా పనులు చేసుకోవచ్చని చైర్మన్ గిరిబాబు తెలిపారు. హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నోట్ పంపించారు. కౌన్సిలర్ వజ్జ బాబూరావు మాట్లాడుతూ వార్డులలో అభివృద్ధి పనులు ప్రజా ప్రతినిదులకు సమాచారం లేకుండా ఎలా చేస్తారని. దానిపై కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. ముత్యాలమ్మ కోనేరు పనులు ఆగష్టు 15కు పూర్తి చేస్తామన్నారని అయినా ఇంత వరకు పనులు పూర్తి కాలేదని తక్షణమే, కోనేరులో నీరు నింపే పనులు చేయాలని అన్నారు. కౌన్సిలర్ గుజు జోగారావు మాట్లాడుతూ తమ వార్డులో రెండు ఏళ్ల క్రితం కాలువ కోసం ఐదు లక్షలు మంజూరు చేశారని ఇంత వరకు పమలు జరగలేదని, దీనితో పాత జాతీయ రహదారి కాలువ నీరు చేపల చెరువు నీరు మేదరవీధి ఇళ్లలోనికి వెళ్లి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ కాలువ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బోర బుజ్జి కౌన్సిలర్లు సనపల సింహాచలం. డిక్కల ఆనంద్. తంగుడు ఆశాలత, పోతనపల్లి ఉమ. బోర చంద్రకళ, శర్వానగీత, సవర సోమేశ్వరరావు, మున్సిపల్ అధికారులు, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సహకారంతోనే పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం

- ఆమదాలవలస అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
- ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస : నిరుద్యోగ సమస్య నిర్మూలన పరిశ్రమల ఏర్పాటు తోనే జరుగుతుందని, ప్రజలు సహకరిస్తే పరిశ్రమల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రహదారులు కమ్యూనికేషన్ వ్యవస్థ ముఖ్యంగా విద్యుత్ వంటి అంశాలను అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తు న్నామని అన్నారు. ఆమదాలవలస నియోజకవర్గం అభివృద్ధికి గతంలో 236 కోట్ల నిధులను మంజూరు చేస్తే వైసీపీ ప్రభుత్వం ఆ పనులను విస్మరించి నిధులు దుర్వినియోగం చేశారని విమర్శించారు. 2014లో 96 గ్రామ పంచాయతీలకు తాగునీటి కోసం నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టామని అనంతరం వచ్చిన వైసిపి వాటికి రంగులు దిద్ది జల జీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేశారన్నారు. నదులు అనుసంధానం కోసం నిధులు మంజూరు చేయించామని ఆ ప్రణాళి కలు అమలు జరపలేదని గత ప్రభు త్వాన్ని విమర్శించారు. తొగరం, పొందూరు డిగ్రీ కళాశాలలకు స్థలాన్ని సమకూర్చి భవన నిర్మాణాలకు ప్రయత్నం చేసే సమ యంలో ఎన్నికల కోడ్ వచ్చిందని తరు వాత ప్రభుత్వం వాటిని అభివృద్ధి పథం లో నడిపించలేదు. డిగ్రీ కళాశాలలో షిఫ్ట్ విధానం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా నిధులు మంజూరు చేసి అదనపు భవనాలు నిర్మాణం చేప ట్టనున్నట్లు వివరించారు. ఇలా ఆమదాలవలస అభివృద్ధికి ప్రణాళికల రూపొం దించి ప్రాధాన్యత పరంగా పనులు చేస్తున్నా మన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఇచ్చి న హామీల్లో ఏప్రిల్ నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వంలోని చంద్రబాబు నాయుడుకి తొక్కుతుందన్నారు. చంద్రబాబు ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన 20 రోజు లకే 56 లక్షల మందికి ఏడు వేల రూపా యలు అన్ని ఏరియాస్ తో కలుపుకొని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రహదారుల అభివృద్ధి చెందితే పారిశ్రామిక ప్రాకృతి సాధించవచ్చని తెలిపారు గత ప్రభుత్వం సహజ వనరుల దోపిడీ చేసిందని ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం నిరంతరం పనిచేస్తుందని వివరించారు.

వన సంరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-కవిటి : ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి ఆ మొక్కను సంరక్షించాలని ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి తాహసిల్దార్ బి మురళీమోహన్ రావు తెలిపారు. ఈ మేరకు శు క్రవారం మండలంలో గల రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వనం మనం కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి,తహసిల్దార్ మురళీ మోహన్ రావు తో పాటు కూటమి నాయకుల తో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరెడ్డి,ఏపీవో తలగాన మోహన్ రావు, ఓటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వన సంరక్షణ మన అందరి బాధ్యత అని సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు.ఈ మేరకు శుక్రవారం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వనం మనం కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతుల మీదుగా మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో ఈవో వీరభద్ర స్వామి,ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. పి వై జి పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దేవదాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి సంరక్షించారు. కవిటి ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ కార్యాలయం ఆవరణంలో టెక్నికల్ అసిస్టెంట్ లు శ్యామ్ సుందర్, దివ్య, ఐకెపి సిబ్బంది సుహాసిని, కుసుమ మొక్కను నాటి సంరక్షించారు. బెజ్జిపుట్టుగ గ్రామ సచివాలయం ఆవరణంలో సర్పంచ్ ఎస్పి నారాయణస్వామి, మాజీ జడ్పిటిసి పి కృష్ణారావు, వి ఆర్ ఓ గిరి మొక్కను నాటి సంరక్షించారు. జగతి గ్రామంలో జనసేన నాయకులు, విశ్రాంత డిఎస్పి ఎస్ వి వి ప్రసాద్ రావు,పంచాయతీ కార్యదర్శి విజయ్ కలసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, జన సైనికులు పాల్గొన్నారు.

మొక్కలు బ్రతికించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలి

విశాలాంధ్ర-టెక్కలి : మొక్కలు బ్రతికించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిలోనూ ఉండాలని ఎస్ఎంసి చైర్మన్ ఇప్పిలి హేమని అన్నారు. ఈసందర్భంగా రాయివలస పంచాయతీ చిన్ననారాయణపురం పాఠశాల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం, ఆమె చేతుల మీదుగా మొక్కలను నాటారు. పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరమణ, మాదవి, గ్రామ టిడిపి నాయకులు మండల బిసి సెల్ అధ్యక్షులు ఇప్పిలి జగదీశ్వరరావు, దాసరి వాసుదేవ్, తురక మల్లేసు, దాసరి ధర్మరాజు, తురక కృష్ణారావు, పాలిన కోటేశ్వరరావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పచ్చదానాన్ని కాపాడాలి

విశాలాంధ్ర-టెక్కలి: మొక్కలు నాటి పచ్చదనాన్ని కాపాడాలని గ్రామ పెద్దలు అన్నారు. ఈ సందర్భంగా మండలంలో తోలుసురుపల్లి రామకృష్ణ మఠంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు కూడా తమ ఇంటి వద్ద మొక్కలునాటి పచ్చదానాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచి బగాది దమయంతి, టీడీపీ నాయకులు సూక కనకారావు, మన్మథరావు, రామ్మూర్తి, నరసింహ మూర్తి, అట్టాడ శ్రీధర్, మదన్ కుమార్, మార్కండేయులు, సింహాచలం, ఫీల్డ్ అసిస్టెంట్ దుప్పల రాము, మొదలగు టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మానవ మనుగడకు పచ్చని చెట్లు ముఖ్యం

వైస్ ఎంపీపీ లోతుగెడ్డ

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం కలిగాం గ్రామంలో వనం-మనం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకులు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం 26 శాతంగా ఉన్న పచ్చదనాన్ని 2029 నాటికి 50 శాతానికి పెంచేందుకు మిషన్ హరితాంధ్రప్రదేశ్‌లో భాగంగా జూలై 29న రాష్ట్రవ్యాప్తంగా వనం-మనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించంది మనం ఈ కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేయాలని లోతుగెడ్డ పిలుపునిచ్చారు .మొక్కలు నాటడమే కాదు దాన్ని సంరక్షించే భాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీపీ సవర సావిత్రి, సర్పంచ్ సనపల కోటీశ్వరరావు,మండల ఏపిఓ ప్రేమలత, ఎంపిడిఓ పావని, ఫీల్డ్ అసిస్టెంట్లు, టీడిపి నాయకులు రేగేటి కన్నయ్యస్వామి, పడాల వెంకట కృష్ణ, శమ్మాన ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

బిజెపి సీనియర్ నేత పున్నయ్య మృతి

విశాలాంధ్ర-పొందూరు : భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా విభాగ్ సీనియర్ నేత పున్నయ్య మృతి చెందారు. ఆయన పిన్న వయస్సు నుండి ఆర్ఎస్ఎస్, విశ్వ హిందూ పరిషత్, దళిత మోర్చా జిల్లా నేతగా పార్టీకి ఎనలేని సేవలు అందించారు. పార్టీ ఆదేశాల మేరకు బిజెపి పిలుపును ఆచరించి ప్రజా పోరాటంతో ముందుకు సాగారు. నీతి నిజాయితీ కమిట్మెంట్ గల బిజెపి కార్యకర్తను కూల్పోవడం పార్టీ దురదృష్టకరంగా భావించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ఆర్టిఐకు కన్వీనర్ కెల్లీ శ్రీరామ్ మూర్తులు. మృతిచెందిన సమాచారం అందిన వెంటనే బిర్లాంగి, కిల్లిలు మృతుడు స్వగ్రామానికి చేరుకుని పున్నయ్య అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నేత బలివాడ సత్యనారాయణ, పొందూరు మండల నేతలు పేరూరి శ్రీనివాసరావు, సింహాచలము, సూర్యనారాయణ తదితరులు పాల్గొని పున్నయ్య పార్థిక దేహానికి నివాళులర్పించారు.

టెక్కలిపాడులో వన మహోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర-జలుమూరు: మండలం టెక్కలపాడు గ్రామంలో శుక్రవారం వనం మనం కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు పిరియా వెంకట్రావు, వన్ లక్ష్మణరావు, వాన మోహన్రావు పాల్గొని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. మొక్కల వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో చెట్లు నాటే కార్యక్రమం లేదని మనం చెట్లు నరికి వేయడమే లక్ష్యంగా ఆ పాలన సాగిందని వారన్నారు. ఎంతో ఆనందదాయకమని అన్నారు.

మెట్టూరు-2లో వనం-మనం మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-కొత్తూరు : మండలంలో మెట్టూరు బిట్-2 ప్రాథమిక పాఠశాల సామాజికవేత్త భామిడీ రాజు వనం.మనం కార్యాక్రంలో భాగంగా శుక్రవారం స్థానిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐవో పిఆర్డి బీవీఎస్ ప్రసాద రావు మాట్లాడుతూ సామాజిక భాధ్యతగా మొక్కలు నాటడం పెంచి పెద్దవి అయ్యేధాక వాటి సంరక్షణ చూడాలని అన్నారు. సర్పంచ్ ధర్మారావు, ఏస్ఏంసి చైర్మన్ పొడ్డిన శ్రీకాంత్ ప్రజా ప్రతినిధులు, కోయిలాపు శ్రీనివాస్‌రావు టీడీపీ నాయకులు కే.సంజీవరావు ఏ.దాశరధ రావు అధికారులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

వన మహోత్సవం

విశాలాంధ్ర-మందస : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలం బాలిగాం గ్రామంలో శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ రకాల మొక్కలను టీడీపీ మండలాధ్యక్షులు బావన దుర్యోదన నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ తలగాన చంద్రశేఖర్, బావన ఢిల్లీశ్వరరావు, లబ్బ రుద్రయ్య, గున్న రఘుపతి, గున్న విక్రమ్, అడ్డి ఈశ్వరరావు, సచివాలయ సెక్రటరీ కల్పన,.. బి. ఆరో రామచంద్రరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ పాపారావు, మహిళా రక్షణ కార్యదర్శి వరలక్ష్మీలు పాల్గొన్నారు.

132/33 కేవి సబ్‌స్టేషన్‌కు స్థల పరిశీలన

విశాలాంధ్ర-కొత్తూరు : ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సూచనల మేరకు కొత్తూరు ఎలక్ట్రికల్ 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలో కొత్తగా 132/33కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటుకు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాద్‌రావు స్థల పరిశీలన చేశారు. ఆయనతోపాటు ఎలక్ట్రికల్ జే ఈ నిరంజన్ కుమార్, లైన్ ఇనస్పెక్టర్ భీమరావు టిడిపి నేతలు, కోయిలాపు సంజీవరావు, పడాల వెంకట కృష్ణ, శమ్మాన ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

మొక్కలునాటిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: హరితాంధ్ర ప్రదేశ్‌లో బాగంగా మండలంలోసంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భరాటంకామరాజు మొక్కలునాటారు ఆయనతోపాటు యంఈఓ చిన్నవాడు మొక్కలునాటారు. అలాగే లక్ష్మీపురంలో ఉపాధ్యాయులు రెడ్డిసూరిబాబు మొక్కలు నాటారు. అలాగే సీతానగరం పాటశాలలో ఉపాధ్యాయులు మొక్కలునాటారు.

సోంపేట : సోంపేట ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో అధికారులు శుక్రవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.అప్పలస్వామి, ఎంపీడీఓ పి.వెంకటరమణ, ఈఓఆర్‌డి వెంకటేశ్వర్లు, ఏఓ భాస్కరరావు, ఏపీఓ ప్రమీల తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.

జనసేన ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర-టెక్కలి: పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు అని గుర్తు చేస్తూ ప్రతి చెట్టును సంరక్షించుకోవాలని స్థానిక జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ కణితి కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఆర్డీవో సుదర్శన దొర, ప్రిన్సిపల్ గోవిందమ్మ, ప్రిన్సిపల్ కిరణ్ తో కలిసి వనమహోత్సవ కార్యక్రమాన్ని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం తదితర ప్రాంతాలలో జనసేన ఇన్చార్జ్ కిరణ్ కుమార్ చేతుల మీదగా మొక్కలు నాటి నీరును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన మొక్క పెద్దదైన వరకు సంరక్షించాలని, ఆ మొక్క పెద్దదయి రాబోయే తరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మొక్కలు చెట్లుగా ఎదిగి అది మనకు తిరిగి ఆక్సిజన్ అందించి మనల్ని కాపాడేందుకు కృషి చేస్తుందని అన్నారు. మొక్కలు నాటడం వలన మన చుట్టుపక్కలంతా ఆహ్లాదకరంగా ఉంటుందని, వాటి ద్వారా ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం, ఈ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ తరపున నేరేడు, ఉసిరి, బాదాం, మారేడు, రావి చెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది, టిడిపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు గవరయ్య, కుమారస్వామి, త్రివేణి, భాస్కర్, హరి, చందు, సోమేశ్, కోటయ్య, విశ్వనాథం, కుమార్, వంశి, ప్రదీప్, నాగరాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల పోరాట సదస్సుని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పలాస : నెల్లూరులో సెప్టెంబర్ 1న జరగబోయే ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక సదస్సును జయప్రదం చేయాలని ప్రజాసంఘాలు, వివిధ కమ్యూనిష్ పార్టీలు, రైతు సంఘాలు మరియు ఆదివాసి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండలం బొడ్డుపాడు అమరవీరుల స్మారక మందిరం వద్ద కరపత్ర ఆవిష్కరణ చేసారు. ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం ప్రజా కళామండలి నాయకులు, అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు, ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాయకులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న ధమనకాండను ఆపివేయాలని, వారి హక్కులను కాపాడాలని నెల్లూరులో జరుగుతున్నటువంటి సదస్సుల జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పౌర హక్కుల సంఘం. దానేష్ మాట్లాడుతూ నెల్లూరులో జరుగుతున్నటువంటి ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ ఆవిష్కరణలో దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం రాష్ట్ర నాయకులు వీరస్వామి మరియు లక్ష్మణ గంగయ్య బాలరాజు పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి పిండి వెంకట్రావు తెప్పల ఢిల్లీ రావు వైకుంఠరావు పోలవరం లక్ష్మణ్ ప్రజా కళా మండలం నుండి చిరంజీవి ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాగమణి పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు వినోద్ న్యూ డెమోక్రసీ వంకల మాధవరావు భీమారం పాపయ్య వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలకు గురౌతున్న 'సంత తోట'

పట్టించుకోని 'పంచాయితీ' అధికారులు

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలోని లక్షలు విలువ చేసే ప్రభుత్వ, పంచాయితీ స్థలాలు ఆక్రమణలకు గురౌతున్నాయి. ఆక్రమణలకు గురైన స్థలాలను స్వాధీనం చేసుకొని, రక్షణ కల్పించాల్సిన మేజర్ పంచాయితీ అధికారులు మౌనం వహించటంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక సంతతోట వద్ద వైసిపి, టిడిపిలకు చెందిన వ్యక్తులు స్థలాలు ఆక్రమించి, వాటి స్థానంలో వ్యాపారాలు చేసుకునేందుకు షాపులను ఏర్పాటు చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వ హాయాంలో సంత తోట ఆవరణలో కొన్ని ఆక్రమణలు జోరందుకున్నాయి. ప్రతీ సోమవారం జరిగే వారపు సంత స్థలాన్ని పార్టీలు పేరు చెప్పి, ఇలా ఆక్రమణలు చేస్తుంటే మేజర్ పంచాయితీ అధికారులు పట్టించుకోకపోవటం విచారకరమని స్థానికులు అంటున్నారు. ఇలా ఎవరికి వారే లక్షలు విలువ చేసే ప్రభుత్వ స్థలాలు రాజకీయ నాయకుల పేర్లు చెప్పి ఆక్రమించుకోవటం ఎంత వరకూ న్యాయమని పలువురు అధికారులకు ప్రశ్నిస్తున్నారు. ఆక్రమణ చేసుకున్న స్థలాలను కొన్ని సంవత్సరాల వరకూ తమ ఆధీనంలో వుంచుకొని, కొన్ని లక్షల రూపాయలకు ఇతరులకు అమ్మి, సొమ్ము చేసుకుంటున్నారు. వీరి పట్ల పంచాయితీ అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి, ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

మొక్కల పెంపకంతోనే మనిషి మనుగడ సాధ్యం

తహశీల్దార్ టి.సత్యన్నారాయణ

విశాలాంధ్ర-నరసన్నపేట: మొక్కలు పెంపకంతోనే మనిషి మనుగడ సాధ్యమని తహశీల్దార్, టి.సత్యన్నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్, సత్యన్నారాయణ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వనం-మనం కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు తమ పరిధిలో మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో, బి.మధుసూధనరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సురవరం సత్యన్నారాయణ, విఆర్వో, మారెల్ల అప్పలనాయుడు, వైసిపి ప్రతినిధి, గనగళ్ళ వేంకటరమణ, కళాశాల అధ్యాపక సిబ్బంది, విధ్యార్థులు పాల్గొన్నారు.

రక్తహీనత మహిళకు అభయం రక్తం అందజేత

విశాలాంధ్ర-టెక్కలి: మెలియాపుట్టి మండలం చాపర గ్రామానికి చెందిన కలమట సరస్వతి అనే 50 ఏళ్ల మహిళ గత నెల రోజులుగా రక్త హీనత తో బాధపడుతుంది. ఇటీవల ఆరోగ్యం భాగ క్షీణించి టెక్కలి జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్ళగా శరీరంలో రక్తం పూర్తిగా లేదని అత్యవసరంగా ఏ పోజిటివ్ బ్లడ్ ఎక్కించాలని తెలియజేశారు. గ్రామస్థులు ఎవరు రక్తదానం చేయడానికి ముందుకు రాకపోవడంతో చివరికి టెక్కలి అభయం యువజన సేవా సంఘం వారిని కలవడం తో వెంటనే స్పందించిన అభయం సేవా సంఘం వారు జిల్లా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఏ పోజిటివ్ బ్లడ్ అందజేసినట్లు అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభయం యువజన సేవా సంఘం సభ్యులు మూగి దుర్గరావు, పూజారి శ్రీనివాస్ మరియు జిల్లా హాస్పిటల్ సిబ్బంది రాధిక పాల్గొన్నారు.

యువశక్తి ఫౌండేషన్ ఉదారత



విశాలాంధ్ర-కవిటి: మండలంలోని బి గొనపపుట్టుగకు చెందిన యువ శక్తి ఫౌండేషన్ సభ్యులు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా శు క్రవారం షరిపుట్టుగ గ్రామానికి చెందిన షర్రి బాలమ్మ రక్తానికి సంబంధించిన వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతుంది. బాలమ్మ భర్త సుమారు పది సంవత్సరాల క్రితం రైలు ప్రమాదంలో మృతి చెందాడు. వీరి పెద్ద కుమార్తె గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతుంది. విషయాన్ని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన యువశక్తి ఫౌండేషన్ సభ్యులు 8వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాలమ్మ కుటుంబ సభ్యులకి అందజేశారు. ఈ కార్యక్రమం లో బొడ్డ జగదీష్, గున్న కాళీ ప్రసాద్, బెందాళం అజయ్, లోల్ల సుధీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో సైకిల్ షెడ్ నిర్మాణం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణంలో గల ఏపీ మోడల్ స్కూల్‌లో పలువురు దాతల సహకారంతో సైకిల్ స్టాండ్ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేపట్టారు. ప్రతిరోజూ వందల సంఖ్యలో వచ్చే విద్యార్థులు అధిక సంఖ్యలో సైకిళ్లపై రావడం ఆ సైకిళ్లు అన్ని ఎండలోనే పార్కింగ్ చేయడం విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల సైకిళ్లకు షెడ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు బీన ఈశ్వరరావు, వైస్ చైర్‌పర్సన్ పిల్లి రూపావతి, ప్రిన్సిపాల్ దుంపల చిన్నాజీవర్మ, కమిటీ సభ్యులు కలిసి దాతల సహకారాన్ని కోరారు. ఈ మేరకు సోంపేటకు చెందిన దుద్ది శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.రామకృష్ణ, డాక్టర్ ఎస్.రాజేంద్రప్రసాద్ పెద్దమనస్సుతో ఆర్థిక సహకారం అందజేశారు. ఈ సహకారంతో సైకిల్‌స్టాండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దాతలు ఈ విషయంలో సహకరించాలని ఈశ్వరరావు విజ్ఞప్తి చేశారు.